V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శనివారం
28-03-2026

RNI No : TGTEL/25/A1676

సంపుటి : 01 | సంచిక : 255 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ
CMD

పెళ్లైన వ్యక్తి మరో మహిళతో

## సహజీవనం చేయడం నేరం కాదు

- వారిద్దరు పరస్పర సమ్మతితో ఆ బంధంలో ఉన్నారు
- ఆ వివాహితుడిపై ఎలాంటి అభియోగాలు మోపలేం
- సమాజంలో ఉన్న అభిప్రాయాలు, నైతికత నిర్ణయించలేవు
- నైతికతను, చట్టాన్ని వేరుగా ఉంచాలి
- సహజీవనం కేసులో అలహాబాద్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

2



## మంచు చరియలు విరిగిపడి.. ఏడుగురి మృతి

- మరో ఐదుగురికి గాయాలు
- మంచు చరియల కింద చిక్కుకుపోయిన అనేక వాహనాలు
- లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా దిగ్భ్రాంతి

2



## రష్యా నుంచి ఐదు ఎస్-400లు, 60 సైనిక రవాణా విమానాలు

- రూ.2.38 లక్షల కోట్లతో కొనుగోళ్లకు డీఏసీ పచ్చజెండా
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన డీఏసీ సమావేశంలో నిర్ణయం



2

వైభవంగా..

# రాములోరి కల్యాణం

- పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు
- అభిజిత్ లగ్నంలో కమనీయంగా జరిగిన కల్యాణ వేడుక
- కల్యాణ క్రతువులో భక్తులను ఆధ్యాత్మిక రససాగరంలో ముంచెత్తిన ప్రతీ ఘట్టం
- ఈ వేడుక తిలకించేందుకు తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- నేడు శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం..
- హాజరుకానున్న గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా

దక్షిణ అయోధ్య భద్రాద్రిలో శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరాముడు సీతమ్మతల్లిని మనువాడిన ఘట్టం కన్నులరా తిలకించిన భక్తజనం పులకించిపోయారు. ఆద్యంతం శ్రీరామ నామంతో భద్రగిరి మారుమ్రోగింది. మిథిలా స్టేడియం వైకుంఠాన్ని తలపించగా.... ప్రత్యేకంగా అలంకరించిన శిల్పకళా శోభితమైన కళ్యాణ మండపంలో నిర్వహించిన రామయ్య కళ్యాణం చూసి భక్తులు భక్తి పారవ-స్యంతో ఆనందపరవసులయ్యారు. స్వామివారి కళ్యాణం తిలకించిడానికి ఉభయ తెలుగురాష్ట్రాల నుండే కాకుండా, పొరుగు రాష్ట్రాల నుండి వేలాది-మంది భక్తులు భద్రాద్రి తరలివచ్చారు.





2



# ఇంకా ఆందోళనకరంగా పశ్చిమాసియాలో పరిస్థితులు

టీం ఇండియాగా కలిసికట్టుగా పనిచేస్తే వీటిని అధిగమించవచ్చు

ఆర్థిక, వాణిజ్య స్థిరత్వాన్ని కాపాడుకోవడం ప్రభుత్వ ప్రాధాన్యం

ఎరువుల నిల్వ, పంపిణీలో ప్రణాళిక అవసరం

- వేగంగా స్పందనకు అన్ని స్థాయిల్లో యంత్రాంగాలు ఏర్పాటు చేసుకోవాలి
- నౌకాయానం, నిత్యావసరాల సరఫరాలో ఎదురయ్యే సవాళ్ల పరిష్కారంపై దృష్టిపెట్టాలి
- సంక్షోభం దృష్ట్యా భద్రతకు విద్రోహ శక్తులు విఘాతం కలిగించే ప్రమాదం
- బ్లాక్ మార్కెటింగ్‌పై ఉక్కుపాదం మోపాలి
- తప్పడు సమాచారం, వదంతుల వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, సన్నద్ధత, ప్రణాళికలపై సీఎంలతో ప్రధాని మోడీ చర్చలు
- ప్రధాని వీడియోకాన్ఫరెన్స్‌కు దూరంగా ఎన్నికలు జరిగే రాష్ట్రాల సీఎంలు

**విశ్వంభర, నేషనల్ బ్యూరో**

పశ్చిమ ఆసియాలో యుద్ధం వల్ల తలెత్తిన పరిస్థితి తీవ్రంగా ఉందని ప్రధాని మోడీ అన్నారు. నిరంతర పర్యవేక్షణ, వ్యూహాలు అవలంబించడం అవసరమని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మోడీ నిర్దేశించారు. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు మినహా అన్ని రాష్ట్రాల సీఎంలతో వర్చువల్‌గా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన మోదీ యుద్ధ పరిణామాలపై చర్చించారు. ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కోవడంలో సహకారం, సమన్వయ స్ఫూర్తి భారత్‌కు అతిపెద్ద బలమని వివరించారు. గతంలో సరఫరా, వాణిజ్యంపై కోవిడ్ విపత్తు ప్రభావాన్ని తగ్గించడానికి కేంద్రం,రాష్ట్రాలు టీమిండియాగా కలిసి పనిచేయడాన్ని గుర్తుచేశారు.సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని విద్రోహ శక్తులు భద్రతకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందని, భద్రతను కట్టుదిట్టం చేయాలని సూచించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసేవారు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్థిక, వాణిజ్య స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న మోడీ, పౌరుల ప్రయోజనాలను పరిరక్షించడం ముఖ్యమని తెలిపారు. పరిశ్రమలు, సరఫరా గొలుసుల వ్యవస్థ బలోపేతం చేయాలనీ, సాగు రంగం, ఎరువుల నిల్వ, పంపిణీ పర్యవేక్షణలో ప్రణాళిక అవసరమని అప్రమత్తం చేశారు. వేగంగా స్పందించేందుకు అన్ని స్థాయిల్లో యంత్రాంగాలు ఏర్పాటు చేయాలన్నారు. నౌకాయానం, నిత్యావసరాల సరఫరా, సవాళ్ల పరిష్కారంపై దృష్టిపెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంధనంపై ఎక్సైజ్ సుంకం తగ్గించాలని కేంద్రం తీసకున్న నిర్ణయాన్ని సీఎంలు స్వాగతించారు. రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పీజీ.. మిగతా2లో...

## కార్మికుల తొలగింపు, పనిగంటల కుదింపు

- భాగ్యనగరంలో మూతపడుతున్న గ్యాస్ ఆధారిత వృత్తులు
- కుటుంబ పోషణ భారమవుతోందని అవేదన వ్యక్తం చేస్తున్న కార్మికులు



2

## పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించాలి

- 35 శాతం ఉండటంతో సామాన్యుడిపై పెను భారం
- రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా పనిచేస్తోంది
- కేంద్ర ప్రభుత్వం డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించింది
- ఈతగ్గింపు మోడీ పరిపాలనా దక్షతకు నిదర్శనం
- బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు, కేంద్ర మంత్రి బండి


2



## నాగార్జునసాగర్‌కు నేడు 22 దేశాల బౌద్ధ ప్రతినిధులు

**ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య**

**విశ్వంభర, నాగార్జునసాగర్:** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనానికి శనివారం 22 దేశాలకు చెందిన బౌద్ధ ప్రతినిధులు రానున్నట్లు బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ పర్యాటకం, బుద్ధవనం, వియత్నాం బౌద్ధ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రపంచ శాంతిపై అంతర్జాతీయ బౌద్ధ సదస్సు 2026'లో 22 దేశాలకు చెందిన బౌద్ధ ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొన్న బౌద్ధ ప్రతినిధులు శనివారం సాగర్‌ను సందర్శిస్తారన్నారు. ఉదయం 10 గంటలకు బుద్ధవనానికి చేరుకునే వీరు బుద్ధచరిత వనం, మహా స్తూపం.., మిగతా2లో...



## రైతులకు ఎరువుల కొరత నివారించండి

- ఎరువుల పంపిణీ పై రాష్ట్రాలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి
- తడి వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి సేంద్రీయ ఎరువులుగా మార్చాలి
- ప్రత్యామ్నాయ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి
- పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి కీలక ప్రసంగం



2

# ముహూర్తం ఫిక్స్

- ఏప్రిల్ 25న కవిత కొత్త పార్టీ
- ఆరోజే పార్టీ పేరు, జెండా ఆవిష్కరణ
- తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లయినా ప్రధాన ఆశయాలు నెరవేరలేదు
- నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించుకోలేకపోయాం
- తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రావాలని బలంగా విశ్వసిస్తున్నాం
- జాగృతి సంస్థ రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహించాం
- ఖమ్మం వెలుగుమట్లలో పేదల కోసం ఉద్యమించాం
- మేడ్చల్ వేదికగా జెండా ఎగురవేసి రాజకీయ పార్టీ ప్రకటిస్తాను
- ప్రతి ఊరి నుంచి కార్యకర్తలు తరలిరావాలి
- రాష్ట్ర రాజకీయాలు మార్చాల్సిన బాధ్యత యువకులపై ఉంది
- ఆడబిడ్డల బతుకుల్లో మార్పు తీసుకురావాలి
- కొత్త పార్టీ ఏర్పాటు ఆలోచనలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత క్లారిటీ

2



'నేను నిజామాబాద్ కోడలిని.. తెలంగాణ బిడ్డను. నిజామాబాద్ మట్టి మంచిది. ఇక్కడ నుంచి తీసుకునే ఆలోచన, నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేస్తుంది. అందుకే తొలి ప్రకటన ఇక్కడినుంచి చేయాలని నిర్ణయించుకున్నాను. రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తి కావాలి. సర్వోదయ తెలంగాణ సాధన కోసమే కొత్త పార్టీ రావాలని కవిత అన్నారు. వచ్చే ఏప్రిల్ 25వ తేదీన కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు అధికారిక ప్రకటన చేశారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి శుక్రవారం ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు.